నిన్న బతకనివ్వం

సల్మాన్‌ఖాన్‌కు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్

8 లో..

తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY


ఇదండీ..కబురు..




పిల్లల్ని అక్కడ అడ్మిట్ చేసిన వెంటనే ఇక్కడ అడ్మిట్ చేయడానికి వీలుగా గురుకులాన్ని ఇక్కడికి మార్చాం


సంపుటి : 22 సంచిక : 333 | శనివారం నవంబర్ 09 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5


# యాదాద్రి ఇకపై యాదగిరిగుట్ట





**కబురు, యాదగిరిగుట్ట నవంబర్ 8**

ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.

**గోశాలలో** గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు.



# కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

## మహా ప్రచారంలో ప్రధాని మోడీ

**కబురు,నాసిక్, నవంబర్ 8**

కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు.



కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.



## ఢిల్లీలో మరింత అధ్వానంగా గాలిలో నాణ్యత

### - పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400లు నమోదు

**కబురు,న్యూఢిల్లీ,నవంబర్ 8**

దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా ఎనిమిదవ రోజూ గాలి నాణ్యత అధ్వానంగా మారింది. పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి సూచీ 383గా నమోదైంది.

02

## అందుకే కేటీఆర్‌ను అరెస్ట్ చేయడం లేదు



**కబురు, హైదరాబాద్ నవంబర్ 8**

జన్వాడ ఫాంహౌస్ కేసులో కాంగ్రెస్, భారాస కుమ్మక్కయ్యాయని భాజపా నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. మూసీ నది పక్కన ఇళ్లు కూల్చేసిన ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేయాలని.. నల్గొండలో కాదని ఎద్దేవా చేశారు.

02

## నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగం..ఆగం

- మోకాలికి దెబ్బ తగిలితే..
- బోడి గుండకు కుట్లు వేసినట్లు గుంపు మేస్త్రీ పాలన
- గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది
- ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం

**కబురు,హైదరాబాద్:నవంబర్ 8**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు.



2 లో

## చిన్న దొరైనా, పెద్ద దొరైనా..



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం (నవంబర్ 8) ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్స్ట్రక్షన్స్ కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు.

02

**కబురు, ఖమ్మం: నవంబర్ 8**

పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందిచాల్సిన అవసరం లేదని అన్నారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు.

## కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**కబురు, హైదరాబాద్ నవంబర్ 8**



సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

02

## హైదరాబాద్‌లో ఇళ్లు కూల్చి.. నల్గొండలో పాదయాత్రా?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేస్తున్న అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు.



**కబురు, హైదరాబాద్ నవంబర్ 8**

ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.


భారాస కార్యకర్తలను గృహ నిర్బంధం చేస్తే ప్రజల మద్దతు లభించదన్నారు. పాదయాత్ర కాదు.. పాప పరిహార యాత్ర చేసినా కాంగ్రెస్ పాపం పోదని ఎద్దేవా చేశారు. పేదల గూడు కూల్చింది ఒక చోట, పాదయాత్ర మరో చోట అని చెప్పారు. హైదరాబాద్‌లో ఇళ్లు కూల్చి నల్గొండలో పాదయాత్ర చేస్తారా అని ప్రశ్నించారు. హైదరాబాద్ నుంచి పాదయాత్ర మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల మద్దతు ఉంటే నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకన్నారు. పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. భారాస నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన కారణం కాదా? అని హరీశ్‌రావు నిలదీశారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# లక్ష్య సాధన

## కోరుతున్న చిత్తశుద్ధి



కొన్ని నివేదికలు, గణాంకాలు పాలకులైనా, ప్రజలకైనా గట్టి మేలుకొలుపులు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఇటీవల విడుదల చేసిన 'ప్రపంచ క్షయవ్యాధి (టీబీ) నివేదిక' అలాంటిదే. ప్రపంచవ్యాప్త టీబీ కేసుల్లో 26 శాతం భారత్‌లోనే ఉన్నాయట! ఒక్క గడచిన 2023లోనే మన దేశంలో 25.5 లక్షల కొత్త టీబీ కేసులు నమోదయ్యాయి. 1960లలో టీబీపై నియంత్రణకు ఉపక్రమించినప్పటి నుంచి ఇప్పటి దాకా ఇది అత్యధికం. ఇది మన మత్తు వదిలించే మాట. దానికి తోడు పలు ఔషధాలకు లొంగకుండా తయారైన టీబీ (మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ టీబీ - ఎండీఆర్ టీబీ) సరికొత్త ప్రజారోగ్య సంక్షోభంగా తయారైంది. ఆ కేసులూ మన దేశంలోనే ఎక్కువన్న సంగతి ఆందోళన కలిగిస్తోంది. పేరుకు 85 శాతానికి పైగా టీబీ రోగులకు చికిత్స ఉచితమే అయినా, ఖరీదైన మందులతో సామాన్యుల ఇల్లు, ఒళ్ళు గుల్లవుతున్నాయి. దాదాపు 20 శాతం మంది రోగులు తమ వార్షికా దాయంలో 20 శాతం పైగా ఈ చికిత్సకే ఖర్చు చేస్తున్నారట. దీనికి తోడు కొన్నేళ్ళుగా టీబీ నియంత్రణ నిధులు కూడా 13 లక్షల డాలర్ల మేర తగ్గడం శోచనీయం. ఈ చేదు నిజాలన్నీ అత్యవసర చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని మన ప్రభుత్వాలకు గుర్తు చేస్తున్నాయి. గడచిన 2023 లెక్కల ప్రకారం భారత్‌లో దాదాపు 27 లక్షల టీబీ కేసులున్నట్టు అంచనా. వాటిలో 25.1 లక్షల మంది రోగులు మందులు వాడుతున్నారు. అలా చూస్తే టీబీ సోకినవారిలో నూటికి 85 మందికి పైగా చికిత్స పొందుతూ ఉండడం చెప్పుకోదగ్గ విషయమే. నిరుడు అత్యధిక కేసులు నమోదైన సంగతి పక్కన పెడితే... గత ఎనిమిదేళ్ళలో భారత్‌లో టీబీ కేసులు 18 శాతం తగ్గినట్టు డబ్ల్యూహెచ్ఓ చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా 8 శాతం మేర కేసులు తగ్గితే, భారత్‌లో అంతకు రెట్టింపు కన్నా ఎక్కువగా కేసులు తగ్గాయట. సంతోషకరమే. కానీ, అది సరిపోతుందా అన్నది ప్రశ్న. 2025 నాటి కల్లా దేశంలో టీబీ లేకుండా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న భారత్ అనుకున్నది సాధించాలంటే ఇది సరిపోదన్నది నిపుణులు తేల్చిచెబుతున్న నిష్ఠురసత్యం. వ్యాధి నిర్ధారణ పరీక్షల వసతుల్ని మరింత మెరుగుపరచడమే కాక, నిధుల కొరతను తీర్చడం, మరింత మందికి చికిత్స అందించడం లాంటివి చేసినప్పుడే టీబీ నిర్మూలన లక్ష్యం వైపు అడుగులు వేయగలం. ఈ వ్యాధిని కేవలం ఆరోగ్య సమస్యగానే చూడలేం. దారిద్ర్యం, పౌష్టికాహార లోపం, అంతంత మాత్రపు ఆరోగ్య వసతులు లాంటి సామాజిక %-% ఆర్థిక కారణాలూ ఇది ముదరడానికి కారణమని విస్మరించలేం. నిజానికి, గత ఆరు దశాబ్దాల కాలంలో మన దేశంలో టీబీ నిర్మూలన కార్యక్రమం కింద లబ్ధి పొందిన రోగుల సంఖ్య తక్కువేమీ కాదు. ఆ సంఖ్య పెరుగుతోంది. అయితే, ఆర్థికంగా బాగా వెనుక బడినవారికి అందుతున్న సాయం ఇప్పటికీ అంతంత మాత్రమే. టీబీ సోకినవారిలో అయిదోవంతు కన్నా ఎక్కువ మందికి సాయం అందడం లేదని ప్రభుత్వ గణాంకాలే ఒప్పుకుంటున్నాయి. అంత కన్నా విషాదం ఏమిటంటే, టీబీ నిర్మూలన లక్ష్యం గురించి పైకి గొప్పగా చెబుతున్నా, తీరా ఆచ రణలో అందుకు కేటాయించాల్సిన నిధుల్ని గణనీయంగా తగ్గించేస్తూ ఉండడం. లెక్క తీస్తే, 2019లో మన దేశంలో ఈ నిర్మూలన కార్యక్రమానికి 43.26 కోట్ల డాలర్ల కేటాయింపులు ఉండేవి. తీరా గడచిన 2023కు వచ్చేసరికి ఆ నిధుల మొత్తాన్ని 30.28 కోట్ల డాలర్లకు తగ్గించేశారు. ఆలోచనకూ, ఆచరణకూ మధ్య ఉన్న ఈ వ్యత్యాసాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఇది అచ్చంగా 'దుత్తలో కూడు దుత్తలోనే ఉండాలి. చంకలో పిల్లాడు మాత్రం దుడ్డులా ఉండాల'న్నట్టుగా ఉంది. ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు చేపట్టాలంటున్నది అందుకే. పైగా, కరోనా అనంతరం, గత ఏడాది ఒక్కసారిగా అన్ని కొత్త టీబీ కేసులు ఎందుకు నమోదయ్యాయో లోతుగా అధ్యయనం చేయాలి. టీబీని నిర్మూలన లక్ష్యం గొప్పదే అయినా అందుకు సవాళ్ళూ అనేకం. ప్రభుత్వం అందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలి. కృతనిశ్చయంతో ఉన్నా ప్రజల్లో ఈ వ్యాధిపై తగినంత చైతన్యం తీసుకు రాలేకపోతున్నారు. మనకున్న వైద్య వసతులూ అంతంత మాత్రమే. ఇక, పౌష్టికాహార లోపం సైతం టీబీ నిర్మూలనకు పెను అవరోధంగా మారింది. కేవలం పౌష్టికాహార లోపం వల్లనే ఏటా వయోజ నుల్లో 35 నుంచి 45 శాతం మేర కొత్త టీబీ కేసులు వస్తున్నాయని నిరుడు 'లాన్సెట్' నివేదిక ఒకటి స్పష్టం చేయడం గమనార్హం. అలాగే, సరిగ్గా మందులు వాడకపోవడం వల్ల కీలక ఔషధాలకు పని చేయకుండా పోయిన ఎండీఆర్%-%టీబీ కేసుల్లోనూ కేవలం 44 శాతమే తగిన చికిత్సకు నోచుకుంటున్నాయి. అదీ మరింత ఖరీదైన, విషతుల్యమైన వాటిని దీర్ఘకాలం వాడాల్సిన అగత్యం ఏర్పడుతోంది. ఈ సవాళ్ళను అధిగమించడానికి చర్యలు చేపట్టడం అవసరం. అందుకు క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, కొత్తగా ఆలోచించక తప్పదు. సరికొత్త వైద్యవిధానాల్ని ఆశ్రయించడమూ ముఖ్యమే.ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకాన్ని టీబీ రోగులకు, మరీ ముఖ్యంగా ఇన్‌ఫెక్షన్ తీవ్రంగా ఉన్నవారికి వర్తించేలా చేయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇది మంచి సూచనే. దేశంలో టీబీ నిర్మూలనకు ఇది దీర్ఘకాలంలో బాగా ఉపకరించే ఆలోచన. రోగుల విషయంలో వ్యక్తి కేంద్రితంగా సమగ్ర వైఖరిని అవలంబించాలని శాస్త్రవేత్తలు చెబుతున్న మాటకు చెవి ఒగ్గాలి.అలాగే, ఫార్మసీ రంగాన్ని పెద్ద ఆదాయ వనరుగా చూస్తున్న పాలకులు వైద్య, ఆరోగ్య రంగంలో కీలకమైన పరిశోధనలకూ, కొత్త ఔషధాలు, చికిత్సలకూ ఏపాటి ప్రోత్సాహమిస్తున్నారు? గణనీయంగా నిధులు కేటాయించి, సమన్వయంతో కృషి చేస్తేనే మన దేశంలో టీబీ నివారణ అయినా, నిర్మూలనైనా సాధ్యమవుతుంది. మానవాళిని పట్టిపీడిస్తున్న ప్రాణాంతక వ్యాధులను సమర్థంగా ఎదుర్కోవాలంటే,ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా నిలబడడమే మార్గం.

# చిన్న దొరైనా, పెద్ద దొరైనా.. ఎవరిని వదిలిపెట్టం

మొదటిపేజీ తరువాయి

మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ , దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు పెట్టని విధంగా.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బడ్జెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్ళ రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకుతాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్య పూరిత రాజకీయాలు చేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ రైతుకు ఇబ్బంది లేకుండా పంట మొత్తం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోదని అన్నారు. గత పదేళ్ళ పరిపాలించిన బీఆర్ఎస్ చేయలేనిది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# ఢిల్లీలో మరింత అధ్వానంగా గాలిలో నాణ్యత

మొదటిపేజీ తరువాయి

బవానా ప్రాంతంలో గాలి సూచీ 440గా, ముండ్కాలో 428, న్యూ మోతీ బాగ్‌లో 427, రోహిణి ప్రాంతంలో 439, పంజాబీ బాగ్‌లో 406, ఆర్‌కే పురంలో 406గా నమోదైంది. వీటితోపాటు ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరోవైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో గురువారం ఉదయం 9 గంటలకు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 367కు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఇది 400కు చేరింది. ఇటీవలే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులతో దవాఖానలకు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నదని వైద్యులు తెలిపారు. దేశ రాజధాని నగరం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రంగా పతనమవుతుండటంతో కేంద్రం కఠిన చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పంట వ్యర్థాలు తగులబెట్టినవారికి విధించే జరిమానాను రెట్టింపు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి గల రైతులపై పర్యావరణ నష్టపరిహారం రూ.5 వేలు విధించవచ్చు. రెండెకరాల నుంచి ఐదు ఎకరాల లోపు భూమి కలవారికి రూ.10 వేలు, ఐదు ఎకరాల కన్నా ఎక్కువ భూమి కలవారికి రూ.30 వేల వరకు విధించవచ్చు. ఢిల్లీతోపాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ గాలి నాణ్యత సూచీ మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై లో ఏక్యూఐ లెవల్స్ 123గా, పూణెలో 114గా రికార్డయ్యాయి. రెండు నగరాల్లో శనివారం వరకు అవి 'మధ్యస్థంగా' ఉండే అవకాశం ఉన్నట్లు స్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక కోల్‌కతాలో ఏక్యూఐ 163గా కొనసాగుతోంది. అయితే, ట్రాఫిక్‌కు పేరు గాంచిన బెంగళూరు మహానగరంలో గాలి నాణ్యత సూచీ 'సంతృప్తికరమైన' కేటగిరీలో నమోదవడం విశేషం. నగరంలో శుక్రవారం ఉదయం ఏక్యూఐ 81గా ఉంది. లక్నోలో 159, పాట్నాలో 184, అహ్మదాబాద్‌లో 62గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి.

# నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగం..ఆగం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లకడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుషుక్ నగర్ దీలా పడిందన్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు. అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేదనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం వేసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్లో మన్ను పోసినవ్ అంటూ మండిపడ్డారు."మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసి బాధితులు ఉంటే-నల్గొండలో మూసి పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు.

# కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

మొదటిపేజీ తరువాయి

కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని విమర్శించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర పూంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని ప్రశ్నించారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. . పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని నిలదీశారు. దమ్ముంటే.. హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉంటే ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమంటూ విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అందుకే కేటీఆర్‌ను అరెస్ట్ చేయడం లేదు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడారు. "ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేయాలి. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు కాకుండా.. ఎన్నికలు వచ్చినప్పుడు బయటకు వస్తే లీడర్ అవుతారా రేవంత్, బండి సంజయ్ ఒక్కటేనని కేటీఆర్ పదే పదే చెబుతున్నారు. భారాసకు వ్యతిరేకంగా రేవంత్, నేను కొట్లాడామని.. అందుకే తామిద్దరం కేటీఆర్‌కు కలలోకి వస్తున్నాం. డైవర్షన్, కాంప్రమైజ్ పాలిటిక్స్ చేసే అలవాటు కేటీఆర్‌కే ఉంది. భాజపాకు స్పేస్ లేకుండా చేయాలనే కాంగ్రెస్, భారాస కుట్రలు చేస్తున్నాయి. ప్రజా నిర్ణయం ప్రకారం ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నా. భారాస అధ్యక్షుడు కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటుంటే ఆయన కుమారుడు కేటీఆర్ యాక్టింగ్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులు దొరకడం లేదు. ప్రధానిని కలిసేందుకు కేటీఆర్ ఏక వచనంతో విమర్శిస్తున్నారు. ఇష్టారీతిన మాట్లాడితే సహించేది లేదు. రేవంత్, బండి సంజయ్ ఒక్కటేనంటూ సోషల్ మీడియాలో భారాస ప్రచారం చేస్తోంది. నేను, రేవంత్ ఒక్కటే అని చెప్పడానికి ఒక్క ఉదాహరణ చెప్పండి. కన్న బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా రేవంత్‌ను ఇబ్బంది పెట్టారు. జైలుకు పంపించిన విషయాన్ని ఆయన మరిచిపోయారా?అలాంటి వారితో కాంప్రమైజ్ అవుతున్నారా?ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు కేసులపై హంగామా చేశారు. రేవంత్, కేటీఆర్ మధ్య ఒప్పందం ఉంది. అందుకే కేటీఆర్‌ను అరెస్ట్ చేయడం లేదు" అని బండి సంజయ్ ఆరోపించారు.

## ఒక పక్క పులి రాజు.. మరోపక్క గజ రాజు.. కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి



అడవుల జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ వన్యమృగాల దాడులతో వణికిపోతోంది. సహ్యాద్రి అటవీ ప్రాంతంలో ఏ దిక్కున చూసిన వలస వస్తున్న వన్యమృగాల సంచారమే కనిపిస్తోంది. నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా పులుల దాడులు.. మంచిర్యాల జిల్లాల్లోకి కొత్తగా పులుల ఎంట్రీ.. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పెరుగుతున్న వలస పులుల సంతతితో నలుదిక్కులు మావే అన్నట్టుగా కనిపిస్తుంది అడవుల జిల్లాలో పరిస్థితి. పులుల ఖిల్లాగా పేరున్న తడోబా, తిప్పేశ్వర్ అభయారణ్యాల నుండి వలస వస్తున్న పులులు గ్రామ సరిహద్దుల్లోకి ఎంట్రీ ఇస్తుండటమే ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్లో భయాన్ని రెట్టింపు చేస్తోంది. ఇటు రైతులకు అటు అటవీశాఖ అధికారులకు కంటిమీద కొనుకు లేకుండా చేస్తున్నాయి.అదిగో పులి ఇదిగో తోక అనే రోజులు పోయాయి నిజంగానే పులుల సంచారం పెరిగింది ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో పులుల వలస ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అటవీ శాఖలో ఒక ఇంత ఆనందాన్ని మరింత భయాన్ని పెంచుతుంది పులులకు తోడు చిరుతల సంచారం కూడా తోడవడంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల్ కొమరం భీం జిల్లాల్లో వరుసగా సంచరిస్తున్న వన్యమృగాలు అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన పశువుల మందులపై దాడులు చేస్తున్నాయి దీంతో పశువులను కోల్పోతున్న పాడి రైతులు పులుల నుండి తమ పశుసంపదను కాపాడాలని అటవీశాఖ అధికారులను వేడుకుంటున్నారు. దీంతో రంగంలోకి దిగిన అటవీ శాఖ అధికారులు అటు వన్యమృగాల నుండి జనాలకు ఇటు జనాల నుండి అటు మృగాలకు ప్రాణ హాన్ని జరగకుండా కంటిమీద కునుకు లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. ఒకపక్క పులులు, మరో పక్క గజరాజులు దాడులు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి

## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ
## విచారణ 11కు వాయిదా వేసిన కోర్టు

హైదరాబాద్,నవంబర్8
తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేశారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.

తెలుగు దినపత్రిక కబురు KABURU TELUGU DAILY
శనివారం నవంబర్ 09 2024

# బదిలీపై వెళ్లిన ఉద్యోగులను సత్కరించిన నాయకులు



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 8**

బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో ఇటీవల విద్యుత్ శాఖలో సేవలు అందించి బదిలీపై వెళ్తున్న సీనియర్ లైన్మెన్ అనిల్, లైన్మెన్ దస్తగిరి లను శుక్రవారం నాయకులు, గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగుల గంగారం, వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, నాయకులు కుమ్మరి రాజు, లక్ష్మా గౌడ్, అందే రమేష్, మోహన్ రెడ్డి, అనంత్ రెడ్డి హన్మాండ్లు, జీవన్,దత్తు, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు




**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 8**



బాన్సువాడ పట్టణంలోని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పరిపాలనలో తన మార్కును చూపిస్తూ, ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ జడ్పిటిసి నార్ల రత్నకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నార్ల రవీందర్ గుప్తా, నార్ల సురేష్ గుప్తా, అంజిరెడ్డి,మాజీ ఎంపీపీ భూనేకర్ ప్రకాష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు కృష్ణారెడ్డి, గంగుల గంగారం, నాయకులు గోపాల్ రెడ్డి, ఎజాస్, బాబా, హకీమ్, రాజేశ్వర్, కుమ్మరి రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఏబీవీపీ కృషి... రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి




**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 8**




హైదరాబాదులో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రెండు రోజులపాటు నిర్వహించే రీసెర్చ్ స్కాలర్స్ కాంక్లేవ్ కార్యక్రమంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ అంటే కేవలం ధర్నాలు రాస్తారోకోలే కాకుండా విద్యార్థులను దేశ ప్రయోజకులుగా చేసే బాధ్యత కూడా విద్యార్థి పరిషత్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కామాక్షి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ఏబీవీపీ జాతీయ కార్యదర్శి బాలకృష్ణ, జానారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జస్టిస్ చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

## 10న పదవీవిరమణ చేయనున్న చీఫ్ జస్టిస్

**కబురు న్యూస్, న్యూఢిల్లీ,నవంబర్8**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు.మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే మాకు ఆదర్శం



**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**

**కబురు న్యూస్ నిజామాబాద్, నవంబర్ 8 :**
వాల్మీకి రాసిన రామాయణాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ నడుస్తుంది.విద్యార్థులు విద్యతో పాటు మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను అలవారుచుకోవాలన్నారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వాల్మీకి జయంతి ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు,సమస్త మానవాళికి ఆ శ్రీరాముని జీవిత చరిత్ర ఆదర్శం అని ఆ శ్రీరాముని జీవనయనమే రామాయణం అన్నారు. ఆ మహాగ్రంథమే లేకుంటే రాముడేవరో మనకు తెలిసేది కాదని అలా తెలిసేలా రామాయన గ్రంధాన్ని రచించిన మహాపురుషుడె వాల్మీకి అన్నారు.ఆ మహనీయుని జయంతి సందర్భంగా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసే కార్యక్రమాన్ని తీసుకున్న ఎస్ సి మోర్చా జిల్లా కమిటీని వారు అభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్య అనేది ఒక విలువైన సంపద అని విద్యతో పాటు వినయం,విధేయత చాలా ముఖ్యం అని ఎడ్యుకేషన్, హార్డ్ వర్క్,డెసిప్లైన్ ఈ మూడు విద్యార్థుల భవిష్యత్ ను నిర్ణయిస్తాయన్నారు.విద్యార్థులు విద్యతో పాటు వివిధ క్రీడా, సంస్కృతిక,కళ రంగాలలో కూడా రాణించాలని అన్నారు.అటువంటి నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థులు భవిష్యత్తును ఉన్నత లక్ష్యం చేరుకునేలా ఈ దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.విద్యతో పాటు మన భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలను అలవాటు చేసుకొని వాటిని ఆచరిస్తూ భావి తరాలకు ఆదర్శంగా నిలవాలని ఎందుకంటే మన సంస్కృతి అనేది ఒక ధర్మం,ఆ ధర్మాన్ని ఆచరించాడు కాబట్టే శ్రీరాముడు దేవుడు అయ్యాడని అన్నారు కాబట్టి మనమందరం మన దేశ సంస్కృతి,సంప్రదాయాలను పాటిస్తూ,భవితరాలకు వాటిని అందించాలని సూచించారు.అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,నాగోళ్ళ లక్ష్మీనారాయణ,దేవర్ సంజు,పవర్ సాయినాథ్,బోత్ శేఖర్ ముత్యాలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కమిటీలు చురుకుగా పని చేయాలి






**మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి...**

**కబురు న్యూస్,హైదారాబాద్,నవంబర్ 08 :**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గొడుగు కింద కొనసాగే జర్నలిస్టుల ఆరోగ్య,ఇళ్ల స్థలాల, మహిళా సంక్షేమ,దాడుల వ్యతిరేక,సోషల్ అండ్ డిజిటల్ మీడియా,గ్రామీణ విలేకరుల సంక్షేమ,భావ స్వేచ్ఛ మేగజైన్ సబ్ కమిటీలు అంకితభావంతో చురుకుగా పనిచేయాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్,ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ అధ్యక్షులు,టీయూడబ్ల్యూజే సలహాదారు కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆయా కమిటీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, యూనియన్ పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.గత ఐదేళ్లుగా ఆరోగ్య కమిటీ సంతృప్తికరమైన సేవలందిస్తుందని ఆయన కితాబు ఇచ్చారు.జర్నలిస్టులకు ఆరోగ్య పథకం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఆ పథకం ప్రవేశపెట్టేంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆరోగ్య సేవలు పొందాలని ఆయన తెలిపారు.అలాగే ఏ సొసైటీల్లో లేకుండా, ఇళ్ల స్థలాలకు నోచుకోని జర్నలిస్టుల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు హౌసింగ్ కమిటీ కృషి చేయాలన్నారు.మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు దాడుల వ్యతిక కమిటీ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.వృత్తిలో మహిళలు అనుభవిస్తున్న ప్రత్యేక సమస్యలను వెలికి తీసేందుకు మహిళా కమిటీ కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ,ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ఆరోగ్య కమిటీ సలహాదారు డాక్టర్ ధనుంజేయ,కన్వీనర్ ఏ.రాజేష్, హౌసింగ్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ,మహిళా కమిటీ కన్వీనర్ పి.స్వరూప,గ్రామీణ విలేకరుల కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ లతో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ మందిరం ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం...

**కబురు న్యూస్,బోధన్ నవంబర్08..**
బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి లతో కలిసి మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి నూతన పాలకవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా హరికాంత్ చారి, డైరెక్టర్లుగా సింగం లక్ష్మణ్, భూమేష్, నగేష్, లింగం, కవిత, మహేష్ లు పదవి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం



ఆలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆలయాలకు వచ్చే భక్తుల కొరకు డ్రింకింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని పాలక మండలికి సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ఏమైనా ఉంటే అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం పాలకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకు సంధ్య దాము, ఏసీపీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు పాషా, నాగేశ్వర్ రావు, ఆలయ అర్చకులు గణేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆర్పిల జీవో 164 రద్దు చేయాలి

**- మెప్మా ఆర్పీల జిల్లా అధ్యక్షురాలు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ధోండి స్వర్ణలత..**



**కబురు న్యూస్, నిజామాబాద్ టౌన్,నవంబర్ 08 :**
ఆర్పీల పెండింగ్ వేతనాలను చెల్లించాలని మెప్మా ఆర్పీల జిల్లా అధ్యక్షురాలు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణ లత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న ఆర్పిలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి, అలాగే ఆర్పి లకు పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనం వెంటనే విడుదల చేయాలని, డ్రెస్ కోడ్ ఇవ్వాలని, నెల నెల వేతనాలు చెల్లించాలన్నారు.శుక్రవారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడారు. తెలంగాణలోని మున్సిపల్ కార్పొరేషన్లలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో విధులు నిర్వహిస్తున్న ఆర్పిలకు సంబంధించిన జీవో 164 రద్దు చేయాలని, వివో ఏ ల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. మెప్మాలో సుమారు ఆరు వేయుల మంది మహిళా సిబ్బంది ఆర్పి లుగా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి నెల మెప్మా ఆర్పి లకు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ వారి ఆర్థిక పురోగతిని సాధించడంలో శక్తి వంచన లేకుండా కృషి తమపై ప్రభుత్వం చిన్న చూపు సరికాదన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి ఒక పథకాన్ని అర్హులకు అందించడంలో మెప్మా ఆర్పీలు ఎంతో కృషి చేస్తున్న, మా శ్రమకు తగిన ఫలితం రావడం లేదన్నారు. కావున ప్రభుత్వం స్పందించి జివో 164 రద్దు చేసి, తమ సమస్యలను పరిష్కరించాలి కోరారు.

## విద్యార్థులు ఆధునిక నైపుణ్యాలను అలవర్చుకోవాలి



– ప్రిన్సిపాల్ సుధారాణి...

**కబురు న్యూస్,నిజామాబాద్ నవంబర్ 08 :**
తెలంగాణ ఆదర్శ పాఠశాల,జూనియర్ కళాశాలలో వృత్తి విద్య కోర్సులో భాగంగా,దసరా సెలవుల్లో ఇంటెన్షిప్ లో పాల్గొన్న ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు జక్రాన్ పల్లి ఆదర్ష పాఠశాలలో సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ సుధారాణి మాట్లాడుతూ,కళాశాలలో ఉన్న విద్యతో పాటు నైపుణ్యాన్ని పెంచే వోకేషనల్ కోర్సులైన మల్టీ మీడియా,అప్పారాల్ క్రీడలను జక్రాన్ పల్లి ఆదర్శ కళాశాలలో చాలా విజయవంతంగా నడిపిస్తున్నామని,అందులో భాగంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్షేత్రస్థాయిలో జరిగే పని నైపుణ్య విలువలను తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఈ ఇంటెన్సిటీ ప్రోగ్రాం ని విజయవంతంగ చేసి ఆ ఇంటెన్షిప్లో జరిగినటువంటి వారి అనుభవాలను నేడు మనతో పంచుకోవడం,అలాగే విద్యార్థులుచూపించిన నైపుణ్యతను గుర్తించి గవర్నమెంట్ ప్రతిభా సర్టిఫికెట్స్ ను ఇవ్వడం అనేది సంతోషించదగిన విషయం అని అన్నారు.అలాగే స్టేట్ కోఆర్డినేటర్ అయినటువంటి సురేంద్ర మాట్లాడుతూ పిల్లలు క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ జరిగే వర్కును అబ్సర్వ్ చేస్తే చెప్పేదానికంటే చూసి నేర్చుకునేది చాలా ఎక్కువగా అర్థమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఒకేషనల్ స్టేట్ కోఆర్డినేటర్ సురేంద్ర,కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి,ఒకేషనల్ ట్రైనర్స్ సురేష్, స్వాతి,కంచరి రవికుమార్ కళాశాలలోని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామాలలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు





**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 8**
బాన్సువాడ మండలంలోని కోనాపూర్, హన్మజిపేట్, ఇబ్రహీంపేట్ గ్రామాల్లో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఎంతో ఉందని, రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, నిత్యం ప్రజా సేవలో తరించాలని దేవున్ని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, నాయకులు ఉద్దెర హన్మాండ్లు, మాలెపు వెంకటరెడ్డి, బండి సాయిలు యాదవ్, శంభు లింగం,గాండ్ల భాగయ్య, వడ్ల నారాయణ చారి, నవీన్ రెడ్డి, యూనిస్, అఫ్రోజ్,ఆసిఫ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఇవో అశోక్ కు అభినందనలు తెలిపిన బిసిటియు

**కబురు న్యూస్,నిజామాబాద్ నవంబర్ 07 :**
విద్యాశాఖ కార్యాలయంలో నూతన డిఇవో గా బాధ్యతలు స్వీకరించిన అశోక్ ను బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్



కుమార్ మాట్లాడుతూ,మన జిల్లావాసి మనకు డిఇవో గా రావడం అభినందనీయమని,కుల గణన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని,పదో తరగతి ఫలితాలలో జిల్లా ను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపడానికి ఉపాధ్యాయులు కష్ట పడతారని డిఇవో అశోక్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రవికుమార్,అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ అధ్యక్షులు కొట్టూరు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జె శ్రీనివాస్,యు. విజయ్ కుమార్,రామకృష్ణ బిసిటియు రాష్ట్ర నాయకులు రమణస్వామి, కె బాబు, లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా నూతన జిల్లా అధ్యక్షుడిగా కొడాలి కిషోర్ ప్రమాణం



**కబురు న్యూస్ నిజామాబాద్ టౌన్,నవంబర్ 08 :**
నిజామాబాద్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాల ట్రస్మ జిల్లా నూతన కార్యవర్గ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని స్థానిక వంశీ ఇంటర్నేషనల్ హెూటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా కొడాలి కిషోర్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్ మాట్లాడుతూ అధ్యక్షుడుగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రవేటు పాఠశాల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చామకూర శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి రెడ్డి సత్యనారాయణ, చీఫ్ అడ్వైజర్ దిగంబర్, కార్యవర్గ సభ్యులు, ప్రైవేటు పాఠశాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కబురు న్యూస్ జుక్కల్ నవంబర్ 8**
జుక్కల్ మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆస్పత్ వార్ వినోద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పరిపాలనను రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తుందని దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ వర్ని ఎస్ఐ

**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 8**
వర్ని మండలంలోని కోటయ్య క్యాంపు చెందిన రైతు నాగరాజుకు వర్ని మండల కేంద్రంలో వ్యక్తితో ఈనెల 4న జరగడంతో వర్ని ఎస్ఐ కృష్ణకుమార్ నాగరాజు మీద కేసు నమోదు చేశారు. నాగరాజుకు స్టేషన్ బెల్ ఇవ్వడానికి ఎస్సై 50,000 డిమాండ్ చేయగా 20వేలకు ఒప్పందం కుదరడంతో శుక్రవారం పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో 20000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు ఎస్సైను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులతో పోలీస్ స్టేషన్ వచ్చిన నాగరాజు డబ్బులు ఇవ్వడానికి వస్తున్నానని ఎస్ఐ ను




సంప్రదించగా స్టేషన్ కార్యాలయంలోని రైటర్ కు ఇవ్వాలని చెప్పగా మీకే ఇస్తానని బాధితుడు చెప్పడంతో స్టేషన్ నుండి బయటకు వెళ్తున్న ఎస్సై కు 20000 వేల రూపాయలు బులేరో వాహనం వద్ద ఇవ్వడంతో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. బాధితుడు నాగరాజు చెప్పిన విధంగా కార్యాలయంలోని రైటర్ కు డబ్బులు ఇచ్చినట్లయితే అతను కూడా కేసులో ఇరికేవాడని పలువురు చర్చించుకుంటున్నారు.

## కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో వంచన

**దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది**
**మండిపడ్డ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్**

**కబురు న్యూస్, హైదరాబాద్,నవంబర్8**
కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని బిజెపి విమర్శించింది. వారి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికి మోడల్ అవుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరంగా ఉందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఈ మేరకు రాష్ట్ర భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాహుల్ గాంధీ ముందు వారి తాత, ముత్తాతలచరిత్ర తెలుసుకోవాలన్నారు. చరిత్ర తెలుసుకొని బడుగు బలహీనర్గాలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ చరిత్ర రేవంత్ రెడ్డికి తెలియదు. కులాల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించవద్దని అప్పట్లోనే రాష్ట్రాలకు నెహ్రూ లేఖలు రాశారు. బీసీల అభ్యున్నతి కోసం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎటువంటి బీసీ కమిషన్ ఏర్పాటు చేయలేదు. మండల కమిషన్‌ను ఇందిరాగాంధీ పక్కన పెట్టారు. కుల ఆధారిత రిజర్వేషన్ల వల్ల దేశం బాగుపడదని రాజీవ్ గాంధీ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల ఎనలేని ప్రేమ ఒలక బోస్తున్నారు. అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ రిజర్వేషన్లు ఎత్తివేస్తామని చెప్పి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు.

## ఆన్ లైన్ సెంటర్లను పరిశీలించిన సబ్ కలెక్టర్ వికాస్...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్08..**
నేటి నుండి చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఎప్పటికప్పుడు కంప్యూటర్లలో నమోదు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా ఎన్యుమలేటర్లు ప్రస్తుతం సర్వేకోసం ఇంటింటికి తిరిగి కుటుంబాలను గుర్తిస్తూ స్టిక్కర్లు వేస్తున్నారు. 9 నుండి అధికారులు సూచించిన నిబంధనల మేరకు ఎన్యూమరేటర్లు సర్వే చేయనున్నారు. అయితే సర్వే చేసిన కుటుంబాల వివరాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్లలో నమోదు చేయవలసి ఉంటుంది. అందుకోసం శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో బోధన్, సాలూర మండలాలలో ఎంపిక చేసిన ఆన్ లైన్ సెంటర్లను పరిశీలించారు. సర్వే చేసిన వివరాలు నమోదు చేయడానికి కంప్యూటర్లు సిద్దంగా ఉన్నాయా లేవా అంటు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా కంప్యూటరీకరణ చేయాలని ఆయన ఆన్ లైన్ సెంటర్ల నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ, సాలూర తహసీల్దార్ శశి భూషణ్, ఆన్ లైన్ సెంటర్ నిర్వాహకులు కృష్ణ ఉన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్08..**



ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని హున్సా గ్రామంలో గల సోమేశ్వర ఆలయం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మి శంకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్, మార్కాల్ శివకుమార్ నాని, శివకుమార్, చీల ప్రకాష్, గ్రామ ప్రజలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోవాలి...




**కబురు న్యూస్,బోధన్ నవంబర్ 08..**
ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోవాలని న్యాయ సేవ సంస్థల వాలంటీర్ పద్మాసింగ్ అన్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఉద్దేశం అందరికీ ఉచిత న్యాయం అందించడమని, ఎస్సీ,ఎస్టీలు, బాలలు, వృద్ధులు, మహిళలకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్నవారందరికీ ఈ సంస్థ ద్వారా ఉచిత న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈ సంస్థ అని, ఈ సందర్భంగా న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శుక్రవారం న్యాయ సేవా సంస్థ బోధన్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో న్యాయ సేవా సంస్థల వాలంటరీ, మీడియేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షులుగా కొడాలి కిషోర్..

**కబురు న్యూస్,నిజామాబాద్ నవంబర్ 08...**
నిజామాబాద్ జిల్లా ట్రస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వంశీ ఇంటర్నేషనల్ హెూటల్ లో ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధులు రామ్ చందర్, అనంత్ రెడ్డి, ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, గౌరవ సలహాదారు దిగంబర్ రావు ల ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ మహెూత్సవం ఏర్పాటు చేశారు. ట్రస్మా జిల్లా నూతన అధ్యక్షులుగా ఇందూర్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా సత్యనారాయణ, జిల్లా కన్వీనర్ రాజు గుజరాతి, మిగతా సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పలువురు ప్రముఖులు, ప్రతినిధులు, శ్రేయోభిలాషులు నూతనంగా అధ్యక్ష భాద్యతలు స్వీకరించిన కొడాలి కిషోర్ కు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర బాధ్యులు, ప్రతినిధులు, జిల్లా ప్రతినిధులు, పాఠశాలల యాజమాన్యం పాల్గొన్నారు.

# సిలబస్ పూర్తి చేసి ప్రత్యేక తరగతులు నిర్వహించండి

**– ప్రిన్సిపాల్ ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి...**



**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 08 :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో అన్ని గ్రూప్ ల తరగతులు సక్రమంగా నిర్వహిస్తూ, అధ్యాపకుల చే సిలబస్ పూర్తి చేయించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో శ్రీ రవికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలకు ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయోగశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యార్థి ప్రాక్టికల్ తరగతులలో పాల్గొనేలా చూడాలని అన్నారు. వార్షిక పరీక్షల నిమిత్తం డిసెంబర్ లోగా సిలబస్ పూర్తి చేయడంతో పాటు ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఎంసెట్, ఎప్సెట్ సిలబస్ కూడా విద్యాబోధన చేయించాలని ఆదేశించారు. అలాగే వృత్తి విద్యా కోర్సులైన ఒకేషనల్ నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు ఆయా వృత్తి విద్యా కోర్సుల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను (ఆన్ ది జాబ్ ట్రైనింగ్ కేంద్రాలను) తరచుగా సందర్శించి విద్యార్థులు శిక్షణను పొందడంతో పాటు, సక్రమంగా శిక్షణ ఉపయోగించుకునేలా విద్య బోధన జరగాలని సూచించారు. ప్రతి విద్యార్థి డైరీ నిర్వహణ, నపుణ్య శిక్షణ పొందిన అంశాలను క్రోడికరించడం తో పాటు ఫైల్ లను తయారు చేయించాలని ఆదేశించారు. అలాగే ప్రతి జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు వారిని పరీక్షలకు సంసిద్ధం చేసేలా అధ్యాపకులచే కృషి చేయించాలని ప్రిన్సిపాల్ లను జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.

15

# నార్లాపూర్ లో పశు వైద్య శిబిరం



**కబురు న్యూస్, నిజాంపేట్ నవంబర్8** నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. శాఖ వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ డీ తిరుపతిరావు డాక్టర్ మౌనిక విల్ఓ రవి గోపాలమిత్ర సభ్యులు బాబు, స్వామి, సంతోష్ రెడ్డి, రైతులు తదితరులుపాల్గొన్నారు.

# శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు









**– ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ...**
**– కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి...**
**– రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు...**

**కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 08 :** జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఇప్పటికే 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఎడపల్లి మండలం ఠానాకలాన్,నవీపేట మండలం అభంగపట్నం గ్రామాలలో సహకార సంఘాలు,ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది.ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి.గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా,ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని,ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు.క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 670 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ,పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు.ప్రతి రోజు సగటున 15 వేల నుండి 18 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరణ జరుగుతోంది.ఈ నెల 7 వ తేదీ నాటికే 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని వివరించారు.నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు.రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ పీ.డీ సాయాగౌడ్,డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు,డీఎస్ఓ అరవింద్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీ.ఎం రాజేశ్వర్,స్థానిక అధికారులు,సొసైటీల చైర్మన్ లు,తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మైనంపల్లి హనుమంతరావు



**కబురు న్యూస్, నిజాంపేట్ నవంబర్8** నిజాంపేట మండల కేంద్రంలో స్థానిక రేణుక మాత ఫంక్షన్ హాల్ లో నందగోకూల్ గ్రామానికి చెందిన ఉడెపు లక్ష్మి రాజయ్య దంపతుల కుమార్తె పూజ వరుడు మహేష్ యాదవ్ వివాహానికి శుక్రవారం రోజున మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుప్రభాత రావు మహేందర్,అమర్ సేనారెడ్డి, మారుతి,నసిరుద్దీన్,వెంకటేష్ గౌడ్, మహేష్,వినోద్ నాయక్,బాలయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జోగిపేటలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**కబురు న్యూస్, సంగారెడ్డి నవంబర్8** సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన కేక్ ను కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పది నెలలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని, ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేశారని అన్నారు. అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ప్రజలందరి ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలను ఆయన జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చందర్ నాయక్, దుర్గేష్, మాజీ కౌన్సిలర్ డిజీ.వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధు, చోటు ఖాన్, గౌహార్ అలీ, గుర్రపు కృష్ణ, తుడుం యాదయ్య, అక్బర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందాం






**కబురు న్యూస్, నిజామాబాద్,నవంబర్ 08 :** ప్రైవేట్ విద్యా సంస్థలు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందామని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ట్రస్మా జనరల్ బాడీ,నూతన కార్యవర్గ సమావేశం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఒకప్పుడు భద్రత లేని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు గౌరవం ఉండేది కాదని,2003 సంవత్సరంలో ట్రస్మా ఏర్పాటుతో మనందరి ఐక్యత వల్ల మనకంటూ,సమాజంలో గౌరవం ఏర్పడిందన్నారు.బడ్జెట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసివినతి పత్రం అందించామని అన్నారు.దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.పాఠశాలల్లో కేటగిరీలను చేసి అందులో బడ్జెట్ పాఠశాలలను ఏ కేటగిరీగా తీసుకోవాలని చర్చించడం జరిగిందన్నారు.అదేవిధంగా విద్యార్థి సంఘాల ఆగడాలపై,వారిని అరికట్టేందుకు రాష్ట్ర డిజిపిని కూడా కలిసి వినతిపత్రం అందివ్వడం జరిగిందన్నారు.అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఆయాలు డ్రైవర్లు అటెండర్లు,వాచ్మెన్ లకు వారి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం లేని వారికి అర్హులను గుర్తించి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం తస్మా నూతన కార్యవర్గం చేతప్రమాణ స్వీకారం చేయించారు.

# గన్నేరువరంలో విదేశీయుల పర్యటన



**కబురు న్యూస్, న్యూస్ గన్నేరువరం:నవంబర్8** గన్నేరువరం మండల కేంద్రంలో అమెరికా దేశస్తులు పర్యటించారు. రాజీవ్ రతన్ రెడ్డి అమ్మమ్మ స్వగ్రామమైన గన్నేరువరం గ్రామానికి శుక్రవారం అమెరికాకు చెందిన కెవిన్, హెలెన్, హాలి ,కార్లీ అనే నలుగురు మిత్రులతో కలిసి గన్నేరువరంకు వచ్చారు. వీరికి తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్మోహన్ ,పుల్లెల రాములు స్వాగతం పలికారు. వీరితో కలిసి గన్నేరువరం పరిసరాల ప్రాంతాలను సందర్శించారు. రైతులు పండించే పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగన్మోహన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా అమెరికా దేశస్తులు మాట్లాడుతూ గ్రామాల్లోని వ్యక్తులు కల్లాకపటం లేకుండా ప్రేమ అభిమానాలతో ఉంటారని వారు అంటే మాకు ఎంతో అభిమానం అని తెలిపారు.

# కెటిఆర్‌కు మతి భ్రమించింది

## అందుకే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు

## మరోమారు మండిపడ్డ మంత్రి పొంగులేటి

**కబురు న్యూస్, ఖమ్మం,నవంబర్8** పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందించాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ , దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు..

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను జపిన కాంగ్రెస్ శ్రేణులు



**కబురు న్యూస్, గజ్వేల్ నవంబర్ 08,**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ కాటేపల్లి భాస్కర్ లు గజ్వేల్ పట్టణంలో ఉదయం 10 గంటలకు వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచడం జరిగింది గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తాలో కేక్ కట్ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పతిహ్యా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది

## కాసిపేట 1 గని పై ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కబురు న్యూస్, మంచిర్యాల జిల్లా , నవంబర్ 8**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కాసిపేట 1 గని పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 55 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఐన్టియుసి,సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్,ఆదేశాల మేరకు కాసిపేట గని,ఐఎన్టియుసి,ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జన్మదినం సందర్భంగా టపకాయలు,బాణసంచాలను పేల్చి అనంతరం కేక్ ను మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య,బన్న లక్ష్మన్ దాస్,సీనియర్ ఉద్యోగి తిరుపతి కట్ చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభత్వం సుసంపన్నమైన పాలనను అందిస్తుందని,ఉద్యోగుల కు అండగా ఉంటుందని దేవి భూమయ్య,ఐఎన్టియుసి,వైస్ ప్రెసిడెంట్ అన్నారు.బన్న లక్ష్మన్ దాస్ మాట్లాడుతూ దుర్మార్గపు పాలనను అంతం చేసి ప్రజల పాలన తీసుకు రావడం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర కీలకమని అన్నారు.సంవత్సర కాలంలోనే అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపరిచారని అన్నారు.ఈ కార్యక్రమం లో మందమరి ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య,సీనియర్ నాయకులు,బన్నా లక్ష్మణ్ దాస్ ఈదునూరి బాపు,సొగాలకన్నయ్య,ఎర్రవల్లి శంకర్,పూస రాజేష్,రాజ్ కుమార్,శ్రీకాంత్ పాండే,బాల్త శీను,తిరుపతి,సంపతి,మహేష్,ధరణి సాయి,రాజ్ కుమార్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవతం చేశారు.

## నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా





- తవక్కల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు క్రీడా పోటీల మహోత్సవాలు



**కబురు న్యూస్, మంచిర్యాలా జిల్లా నవంబర్ 8**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తవక్కల్ పాఠశాలల్లో నవంబర్ 14 బాలలదినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని అన్ని తవక్కల్ బ్రాంచ్ లలో ముందస్తు క్రీడా పోటీల ఉత్సవాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్,రామకృష్ణాపుర్ పట్టణ ఎస్ఐ రాజశేఖర్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఆటల పోటీలు ప్రారంబించారు.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ,విద్యార్థినీ విద్యార్థులకు చదువులో ర్యాంకులతోపాటు,ఆటల పోటీల యొక్క లాభాలు పిల్లలకు చక్కగా వివరించారు.తమ పాఠశాలలో ప్రతి రోజు విద్యార్థిని విద్యార్థులకు ఆటలకు ప్రాధాన్యత ఇస్తూ వారం రోజులు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు.ఈ పోటీలలో కబడ్డి,కోకో,పరుగు పందెం,మ్యూజికల్ చైర్,కప్ప గంతులు,చెస్ విభాగలుంటాయని తెలియచేశారు.ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు నవంబర్ 14వ తేదీన బహుమతులు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చేబర్తి లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కబురు న్యూస్, మర్కుక్ నవంబర్ 08,**
సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో శుక్రవారం మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు యాదగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడి కేంద్రంలో కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సిద్ధేశ్వర్, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ స్వామి, మల్లేశం గౌడ్, గోవర్ధన్, అనిల్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఆర్పి 3 గని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ లో భారీ చేరికలు

- కండువాలతో ఆహ్వానం పలికిన అధ్యక్షులు యాదగిరి సత్తయ్య
- ప్రధాన కార్యదర్శి సారంగపాణి యతిపతి




**కబురు న్యూస్, మంచిర్యాల జిల్లా అక్టోబర్ 8**
మంచిర్యాల జిల్లా శుక్రవారం ఉదయం 7గంటలకు శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్పి 3 గనిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్,ద్వారా సమావేశం అతిథులుగా యాదగిరి సత్తయ్య, అధ్యక్షులు యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతు,సింగరేణి వ్యాప్తంగా,కార్మికుల పరిస్థితి సమస్యలు పరిష్కరించుటకు నిరంతరం ఉద్యమిస్తున్న సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్,బిఎంఎస్,కృషి గమనించాలని కోరినారు,సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ యూనియన్ల నుండి చేరిన వారికి కండువాలతో ఆహ్వానం పలికిన యాదగిరి సత్తయ్య అధ్యక్షులు యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి అధ్యక్షత వహించిన ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి సమావేశం నిర్వహించిన,ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్,సమావేశం సన్నాహాలు చేసిన బొంపల్లి రమేష్,జాయింట్ సెక్రెటరీ కాంపల్లి తిరుపతి,పిట్ కార్యదర్శి,ఆర్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్,చల్ల శ్రీనివాస్ జనరల్ మజ్దూర్,గోపాలకృష్ణ కుమార్ జనరల్ మజ్దూర్,భూక్య రమేష్ జనరల్ మజ్దూర్,నవీన్ కుమార్ జనరల్ మజ్దూర్,పి రవికుమార్ జనరల్ మజ్దూర్,యన్ నితీష్ కుమార్ జనరల్ మజ్దూర్,బి తిరుపతి జనరల్ మజ్దూర్,కే శేఖర్ జనరల్ మజ్దూర్,నరెడ్ల నరేంద్ర జనరల్ మజ్దూర్,ఎల్ వినోద్ జనరల్ మజ్దూర్,కె లింగయ్య జనరల్ మజ్దూర్,డి శ్రీకాంత్ లైన్ మెన్,యం రమేష్ లైన్ మెన్,కె ఆంజనేయులు సర్వే మజ్దూర్,యం సతీష్ సర్వే మజ్దూర్,సిహెచ్ శ్రీనివాస్ కోల్ పిల్లర్,కే రమేష్ బదిలీ వర్కర్,యన్ రంజిత్ కుమార్ బదిలీ వర్కర్,సమావేశంలో పాల్గొన్న నాయకులు నాతాడి శ్రీధర్ రెడ్డి,ఏరియా ఉపాధ్యక్షులు,రాగం రాజేందర్ ఏరియా కార్యదర్శి,గూడ శ్రీకాంత్,ఏరియా ట్రెజరర్, బొంపల్లి రమేష్,జాయింట్ సెక్రెటరీ,గొల్ల మహేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ,బోడకుంట శ్రీధర్ జిల్లా కార్యదర్శి బిఎంఎస్,కాంపల్లి తిరుపతి,పిట్ కార్యదర్శి,గోనె రామకృష్ణ,ఫిట్ కార్యదర్శి,ఆర్కె 7, మోతే ఓదెలు,పిట్ కార్యదర్శి,ఆర్కే న్యూ టెక్, పోతరాజు,రాజేందర్,పిట్ కార్యదర్శి,ఆర్కె 5,ఆసరి విజయ్ కుమార్ యాదవ్,చల్ల ప్రశాంత్ రెడ్డి,బుర్ర అనిల్ కుమార్ గౌడ్,నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు,రాగం రాజేందర్ ఏరియా కార్యదర్శి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా.కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ , ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా.జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు..

**కబురు న్యూస్, వేములవాడ రూరల్ 8 నవంబర్**

**సుమారుగా 80,00,000/-రూపాయల విలువ గల 216 డాక్యుమెంట్లు స్వాధీనం.**

సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు.

ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకు లోబడి ఫైనాన్స్ నిర్వహించాలి: ఎస్పీ అఖిల్ మహాజన్..



జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 టీమ్ ల గా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా అరుగురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద సుమారుగా 30,00,000/- రూపాయల విలువ గల 216 డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరంకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు ,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకుపాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దు అని ఎస్పీ కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలి అని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని, అలాగే స్థానిక పోలీసు వారికి ,డయల్100 కు పిర్యాదు చేయాలని ఎస్పీ కోరినారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే క్షేత్ర స్థాయిలో పరిశీలిన

-ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన-

-ఐఏఎస్ జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి-



**కబురు న్యూస్, గజ్వేల్ నవంబర్ 08,**
మెదక్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన ఐఏఎస్ జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరితో కలిసి సిద్దిపేట జిల్లా గజ్వె పట్టణం మరియు కుకునూర్ పల్లి మండలంలోని రామచంద్రపూర్ గ్రామంలో నిర్వహించిన సామజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సర్వే ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఈ నెల 6 వ తేది నుండి జిల్లా వ్యాప్తంగా ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి యజమాని పేరుతో స్టిక్కర్ వేస్తున్నారని ఈ రోజు సాయంత్రం వరకు వంద స్టిక్కరింగ్ పూర్తి అవుతదని స్టిక్కరింగ్ తర్వాత ప్రభుత్వం చూసించిన ఫార్మట్లో సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సమాచారంను ఎన్యూమరేటర్లు సేకరిస్తారని ఈ విషయాల సేకరణ వలన ప్రజలకు ఏమి అవసరమో ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సంర్తవంతంగా రూపొందించడానికి పనికి వస్తదని ఈ విషయాన్ని గమనించి ప్రజలు తమవద్ద ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర పత్రాలతో పాటు ఇతర వివరాలను దగ్గర ఉంచుకొని సర్వే కోసం మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సమాచారం అందించి ఈ సర్వే కార్యక్రమం విజయవంతం చేయడంలో ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలకు చూసించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై ఆర్డీవోలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 లక్షల 45వేల 230 కుటుంబాలు ఉన్నాయని ఈ సర్వేలో 2032 మంది ఎన్యూమరేటర్లు, 240 మంది సూపర్వైజర్లను నియమించామని ఇంటింటి స్టిక్కరింగ్ దాదాపు పూర్తిగా వచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి హరిచందన దాసరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజలకు ముందస్తుగా వివరించి వారి పూర్తి వివరాలను సచ్చేంతంగా ఎన్యూమరేటర్లకు అందించేలా అధికారులు ఎన్యూమరేటర్లకు దిశా నిర్దేశం చేయాలని అన్నారు. సమాచార సేకరణలో ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా ప్రజలను కన్విన్స్ చేసి సంపూర్ణంగా సేకరించాలని ఎలాంటి సందేహాలు ఉన్న మాస్టర్ ట్రైనర్లు మరియు జిల్లా అధికారులను తెలుసుకొని ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమాన్ని సీరియస్ గా మానిటరింగ్ చేయాలనీ అన్నారు.సేకరించిన డాటాను జాగ్రత్తగా ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మరియు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా నోడల్ అధికారి అబ్దుల్ హమీద్, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు

- కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కబురు న్యూస్, మంచిర్యాల జిల్లా, నవంబర్ 8**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాసిపేట మండల కేంద్రంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ సూచన మేరకు కాసిపేట మండల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రటరీ మైదం రమేష్ పటేల్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ గడీల పాలన అంతమొందించి రాష్ట్రానికి విముక్తి కలిగించిన నల్లమల సింహం.యువతకు రైతులకు సమస్త తెలంగాణ ప్రజలు కు నేను ఉన్నాను అని కాంగ్రెస్ జెండా పట్టి కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తెచ్చిన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారటి పథకాలను అమలు పరుస్తూ ప్రజల దీవెనలు పొందుతున్న వ్యక్తి, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అని అన్నారు,కాసిపేట మండల కేంద్రం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి రామా గౌడ్.




కబురు న్యూస్, మెట్ పల్లి, నవంబర్ 08.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి రామా గౌడ్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురామ్ గౌడ్ ప్రకటించారు శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సంఘ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు ఆయన ప్రకటించి నియామక పత్రం అందించారు.రామా గౌడ్ గతంలో మల్లాపూర్ మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా, గౌడ సంఘ సభ్యులకు సేవలు అందించడంలో ముందున్నారని, ఆయన సేవలను రాష్ట్రస్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రామ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రం గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల మండలాల అధ్యక్షులు బండి లింగస్వామి గౌడ్, నేరెళ్ల సుభాష్ గౌడ్, రాజలింగం గౌడ్, నాయకులు గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ సంఘం ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు.



కబురు న్యూస్, మెట్ పల్లి, నవంబర్ 08.

జగిత్యాల జిల్లా మెట్పల్లి వ్యవసాయ మార్కెట్లో హమాలి సంఘం కార్యాలయం లో శుక్రవారం మెట్టుపల్లి పట్టణ హ మాలి సంఘం ఆధ్వర్యంలో సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి సీఎం పుట్టినరోజు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో హా మాలి సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి రాజయ్య ,ఉపాధ్యక్షులు మల్లయ్య ,కార్యదర్శి సురేష్ రాయ మల్లు, కోశాధికారి నర్సింలు ,ములుగు రామచంద్రం ,గంగన్న శంకర్ రాజన్న ,బాలరాజ్ ,రమేష్, సంపత్, జక్కని నడిపి రాజం, సాయిలు, తదితరులు పాల్గొన్నారు

# యువకుడు గల్లంతు.



కబురు న్యూస్, మెట్ పల్లి, నవంబర్ 8.

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వేంపల్లి వెంకట్రావుపేట గ్రామంలోని గోదావరి నదిలో యువకుడు గల్లంతయినట్లు తెలిసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కు శుభకార్యం కోసం వచ్చిన రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన పాతాల శ్రీ వర్ధన్ అనే యువకుడు గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ఈత రాక మునిగి గల్లంతయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ళతో గాలిస్తున్నట్లు స్థానికులు అంటున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ..

– జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.



కబురు న్యూస్, కోరుట్ల: నవంబర్ 8

కథలాపూర్ మండలంలోని సిరికొండ బొమ్మెన గ్రామాలలో , భీమారం మండలంలోని మన్నెగూడెం దమ్మన్నపేట వల్లంపల్లి గ్రామాలలో ఫ్యాక్స్ ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. ధాన్యము కుప్పలు మ్యాచ్ రు వచ్చిన వెంటనే తూము వేసి రైస్ మిల్లకు తరలించాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో , కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి ,ఎమ్మార్వో, వసంత ,డిఆర్డిఓ, రఘు వరుణ్, జిల్లా పౌరసరఫల అధికారి, జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ జితేందర్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "ఖని " లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

– కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్




కబురు న్యూస్, రామగుండం నవంబర్,08:

తెలంగాణ నవనిర్మాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాల్వ లింగస్వామి ,మరియు మహంకాళి స్వామి, హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందని తద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందించబోతున్నామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేశారు. అదేవిధంగా అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రాంతానికి అనేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాంతాన్ని సుందరంగా నిర్మించడానికి అహర్నిశలు కష్టపడుతున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియ చేశారు అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో ఈ ప్రాంతానికి పవర్ ప్లాంట్ మంజూరు తో పాటు రుడాను ఏర్పాటు చేయడం జరిగింది అభివృద్ధి అంటే ఈ ప్రాంతంలో ఉపాధి కల్పించడం ప్రభుత్వ ప్రాజెక్టులను తీసుకురావడం ఆర్థికంగా ఈ ప్రాంతం బలోపేతం కావాలని వారు తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో దిటి బాలరాజు, పాత పెల్లి ఎల్లయ్య, ముస్తఫా, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, గట్ల రమేష్, దూళికట్ట సతీష్, ఫజల్, ఆడెపు రవి, గుండేటి శంకర్, అల్లి శంకర్, కుడిదల శివ, విజయ్, ముల్లంగుల రమేష్, వెంకటరమణ,గుమ్మడి రవి,అబిద్, సన్నీ, శాంతి, శారదా, అనిల్, రాజు, తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా



కబురు న్యూస్, సంగారెడ్డి నవంబర్8

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని నాగ్వార్ గ్రామంలో ఎస్.బి.ఎఫ్ కాటన్ కార్పొరేషన్ నందు శుక్రవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో మొత్తం 3 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం పత్తి దిగుబడి బాగా రావడం, సకాలంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. పత్తి రైతులకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం విస్తృతమైన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ కేంద్రం ద్వారా పత్తి రైతులకు తమ పంటకు కేంద్ర ప్రభుత్వం అందించే సురక్షితమైన ధర అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోబడినట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ పత్తిని మంచి ధరకు విక్రయించుకోవాలని సూచించారు.రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు పత్తిని బాగా ఆరబెట్టుకోవాలని, ఆరబెట్టడం ద్వారా పత్తి తూకం కచ్చితంగా ఉండి మంచి ధర అందే అవకాశం ఉంటుందని, తేమ శాతం 8 నుండి 12 లోపు వుండే విధంగా చూసుకోవాలమని రైతులకు మంత్రి సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తి రకాలకు అనుగుణంగా, మేలు రకం పత్తికి రూ. 7521, మధ్య రకం పత్తికి రూ. 7471, మూడోవ రకం పత్తికి రూ. 7121 ధరలు ఉన్నాయని తెలిపారు. ఈ ధరలు మార్కెట్లో రైతులకు మంచి ఆదాయాన్ని అందించే అవకాశం కల్పిస్తాయని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ పత్తి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు అవసరమైన సౌకర్యాలు, ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా), వ్యవసాయ, మార్కెట్, రవాణా శాఖ అధికారులందరూ సహకరించేందుకు సిద్ధంగా ఉంటారని మంత్రి స్పష్టం చేశారు. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ పత్తి కొనుగోలు కేంద్రంను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఆర్.డి.ఓ రామిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఏ.డి.ఏ సత్యనారాయణ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కబురు న్యూస్, ధర్మారం నవంబర్ 08

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేకు కట్ చేసి బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, జక్కన్నపల్లె లోని మినీ గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థులతోపాటు మండల కేంద్రంలో ఉన్న సంజీవని ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్, పండ్లను అందజేశారు.మండలంలోని బొమ్మారెడ్డి పల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని ఉద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, మార్కెట్ చైర్మన్ రూప్లానాయక్ మాట్లాడుతూ:రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో, మరింత అభివృద్ధి చెందేలా చూడాలని ఆకాంక్షించారు.దేవుడి కరుణ సీఎం రేవంత్ రెడ్డి తోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాల రూపకల్పన చేసేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాడె సూర్యనారాయణ,పాలకుర్తి రాజేశం గౌడ్, జగన్ మోహన్ రెడ్డి,కొత్త నర్సింహులు ,దేవి జనార్దన్,కాంపల్లి రాజేశం,గంధం మహిపాల్, పొలుదాసరి సంతోష్, సొగల తిరుపతి, అజయ్, ఓరం చిరంజీవి,మణి శర్మ, మెడవేణి తిరుపతి,అంజయ్య గౌడ్,పోషయ్య,ఎండి రఫీ,ఎల్లయ్య,అషు,దేవి లావణ్య తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలలో బీసీలకు అవకాశం కల్పించాలి

## శికారి గోపికృష్ణ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బి సి యువజన సంఘం



కబురు న్యూస్, కోరుట్ల నవంబర్ 08

త్వరలో జరిగే పట్టభద్రుల ఉపాధ్యాయ నియోజవర్గాలకు కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు బిసి అభ్యర్థులకే కేటాయించాలని శికారి గోపికృష్ణ బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. అన్నీ రాజకీయ పార్టీలు బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. గత అసెంబ్లీ – పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు అర్థబలం, అంగ బలం అంటూ అగ్రకులాలకు కేటాయించారని అదే పనిగా బీసీలకు అన్యాయం చేస్తూపోతే సహించేది లేదని అన్నారు. సామాజిక వర్గానికి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన బి.సి.లకు ఏ రంగంలో కూడా న్యాయం జరగడం లేదన్నారు. రాజకీయంలో బి.సి ల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వార తెలిసిందేనన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతమే అన్నారు. మనదేశంలో పీడిత కులాలను ఇంకా అణచి వేయడానికి చూస్తున్నారన్నారు. రాజ్యాంగ సవరణ చేపట్టి కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచుతూ రాజ్యాంగ భద్రత కల్పించి విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని కోరారు. బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టి రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. ఈ డిమాండ్ల పై జాతీయ స్థాయి ఉద్యమం చేపట్టాలని నిర్ణయించునట్లు శికారి గోపి తెలిపారు.

# ఐటెమ్ సాంగ్‌లో శ్రీలీల

## పుష్ప.2 ఇక రచ్చరచ్చే



కబురు సినిమా నవంబర్ 8..

తెలుగు ప్రజలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంచైజీ మూవీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ పాటలో ముందు శ్రద్ధాకపూర్‌ను అనుకోగా వర్కవుట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారని తెలిసిందే. తాజాగా శ్రీలీల సాంగ్ షూట్‌లో జాయిన్ అయిందట. రిలీజ్ డేట్‌ను దృష్టిలో పెట్టుకుని జెట్ స్పీడులో సాంగ్ చిత్రీకరిస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ పాట కోసం వారం రోజుల తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. గుంటూరు కారం తర్వాత చేస్తున్న రెండో పెద్ద సినిమా కావడం శ్రీలీలకు బాగా కలిసొస్తుందని అభిప్రాయపడుతున్నారు ట్రేడ్ పండితులు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# నిన్ను బతకనివ్వం

## సల్మాన్‌ఖాన్‌కు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్



కబురు సినిమా నవంబర్ 8..

సల్మాన్ ఆప్త మిత్రుడు, ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ అనంతరం బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్ ఖాన్‌ని టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు సల్మాన్‌కి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన వరుస బెదిరింపు కాల్స్ ఇబ్బంది పెడుతున్నాయి. తాజాగా మరోసారి సల్మాన్‌కి ఛాలెంజ్ విసురుతూ ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కి కాల్ చేశారు. ఇంతకీ వాళ్ళు ఏమన్నారంటే.. సల్మాన్ ఖాన్-లారెన్స్ బిష్ణోయ్ ఈ చర్చ దేశంలో సంచలనం సృష్టిస్తుంది. ఈ క్రమంలోనే చాలా మంది రెండు వర్గాలుగా చీలిపోయి కొందరు సల్మాన్‌కి మరికొందరు బిష్ణోయ్ గ్యాంగ్‌కి సపోర్ట్ చేస్తున్నారు. అయితే సల్మాన్ ఖాన్‌ని సపోర్ట్ చేస్తూ ఒక గేయ రచయిత పాట రాశారు. ఇందులో లారెన్స్ బిష్ణోయ్ పేరును కూడా ప్రస్తావించడంతో కొందరు ముంబై ట్రాఫిక్ పోలీసులకు కాల్ చేశారు. ఆ పాట రాసిన గేయ రచయిత నెల రోజుల్లో దారుణమైన పరిస్థితి ఎదురుకోవాల్సిందని, ముందులాగ రచనలు చేయలేరని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఇక సల్మాన్‌కి దమ్ముంటే సదురు రచయితకి ఎం కాకుండా కాపాడుకోవాలిని ఛాలెంజ్ విసిరారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మరోవైపు సల్మాన్ ఖాన్‌ని వరుస బెదిరింపు కాల్స్‌తో ఆందోళనపరిచిన కొందరు ఇప్పుడు 'షారుఖ్ ఖాన్'ని టార్గెట్ చేశారు. ఎవరు ఊహించని విధంగా ఇప్పుడు కొందరు బాలీవుడ్ 'బాద్ షా' షారుఖ్‌ని టార్గెట్ చేశారు. చంపేస్తామని కాల్ చేసి బెదించారు. దీంతో పోలీసులు యాక్షన్‌లోకి దిగారు. దీంతో ముంబైలోని బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే ఈ కాల్ చేసింది ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ నివాసి ఫైజాన్‌గా గుర్తించినట్లు తెలిసింది. అయితే మూలలను గుర్తించిన పోలీసులు రాయ్‌పూర్ లో విచారం చేపట్టారు. కాగా, బాబా సిద్ధిఖీ, షారుఖ్, సల్మాన్‌ల మధ్య మంచి స్నేహం ఉంది.

# ప్రభాస్‌తో మరో మూడు భారీ సినిమాలు



కబురు సినిమా నవంబర్ 8..

అధికారికంగా ప్రకటించిన హోంబలే ఫిల్మ్స్ ప్రభాస్ కెరీర్‌లో బాహుబలి హిట్ తర్వాత కొన్ని రోజులు ఫ్లాప్స్ సతమతయ్యాడు. ఒక్క బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వండి ఎవరైనా అంటూ డార్లింగ్ ఫ్యాన్స్ కసి తీరా కోరుకున్నారు. ఆ క్రమంలోనే వచ్చిన మూవీ 'సలార్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాటేరమ్మ జాతర చేసి కలెక్షన్ల బ్లడ్ సునామీని సృష్టించింది. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. 'సలార్' మూవీ నిర్మాతలు అదిరిపోయే అప్డేట్ అందించారు. అది 'సలార్ 2' గురించేమో అని భ్రమపడకండి, అంతకు మించిన అప్డేట్. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే.. ప్రభాస్ కెరీర్ కాస్త ఇబ్బందులో ఉన్నపుడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'సలార్' సినిమా ఎంత రిలీఫ్ ఇచ్చిందో అందరికి తెలిసిందే. అయితే మరోసారి ప్రభాస్ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్ ఇవ్వడానికి హోంబలే ఫిల్మ్స్ ఎవరు ఊహించని ప్లాన్ చేసింది. ప్రభాస్‌తో ఏకంగా వరుసగా మూడు సినిమాలు ప్లాన్ చేసింది. ఈ మూడు సినిమాలని 2026, 2027, 2028లలో రిలీజ్ చేయనున్నట్లు అఫీషయల్‌గా ప్రకటించింది. 'సలార్ 2' రిలీజ్‌తో ఈ జర్నీ ప్రారంభం అవుతుందని తెలిపింది.

# ఎవరూ సపోర్టు చేయరు

## మిమ్మల్ని మీరే నమ్ముకోవాలి : దిల్‌రాజ్



కబురు సినిమా నవంబర్ 8..

నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి. అయితే యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని వస్తున్న వ్యాఖ్యలపై తాజాగా స్పందించాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. కిరణ్ అబ్బవరం నటించిన తాజా చిత్రం క. ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై మంచి విజయాన్ని అందుకోంది. అయితే ఈ సినిమా సక్సెస్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన దిల్ రాజు ఈ మధ్య యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని అని వస్తున్న వార్తలపై స్పందించాడు. యువ హీరోలకు ఒకటే చెబుతున్న. ఇండస్ట్రీలో మిమ్మల్ని మీరే ప్రూవ్ చేసుకోవాలి. ఎవడో ఏదో అంటున్నాడు అని మీరు భయపడకుడదు. కిరణ్‌కు ప్రతిభ ఉంది కాబట్టే క సినిమాతో ఈరోజు సక్సెస్ అయ్యాడు. మీ దర్శకుల దగ్గర ట్యాలెంట్ ఉంది కాబట్టి సక్సెస్ అయ్యాడు. ఇక్కడ టాలెంట్ మాత్రమే మిమ్మల్ని గుర్తిస్తుంది. మీకు సక్సెస్ వచ్చినప్పుడే మాలాంటి పెద్దలం వచ్చి అభినందిస్తున్నాం. ఈ సినిమా మీది. ఈ జర్నీ మీది. ఎవరో ఏదో చెస్తారు ఇండస్ట్రీలో అంటే ఎవరు ఏం చేయరు. మొన్న నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ అన్నాడు. రారు అమ్మ ఎందుకు వస్తారు. ఎవరి బిజీ వాళ్లది. ఎవరి లైఫ్ వాళ్లది. సినీ ప్రముఖులు వచ్చారా రాలేదా అనేది ముఖ్యం కాదు. నువ్వు ఎలా ప్రేక్షకుల దగ్గరికి నీ సినిమాకు తీసుకెళ్లావు అనేది ముఖ్యం. సో ఎటువంటి అంచనాలను పెట్టుకోకుండా మీరు కష్టపడి సినిమాను తీసి ఈ కంటెంట్‌తో ప్రేక్షకుల దగ్గరికి వెళ్లండి అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

# కియారా అద్వానీ హొయలు



కబురు సినిమా నవంబర్ 8..

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com